ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac. inలో చూసుకోవచ్చని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, జనవరి 3: టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ రామాలయం, డీడీకాలనీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా శనివారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ జి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 1 గంట వరకు రామాలయం ఫీడర్ పరిధిలోని న్యూ నల్లకుంట, సిండికేట్ బ్యాంక్, నరేంద్ర పార్కు, రామాలయం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు డీడీకాలనీ ఫీడర్ పరిధిలోని డీడీకాలనీ ఎ అండ్ బి లైన్, రామచంద్రయ్య డిగ్రీ కాలేజ్, గ్లాస్కో, హిల్టన్ కేఫ్ పరిసర పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

వృద్ధుడు అదృశ్యం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: మతిస్థిమితం లేని వృద్ధుడు అదృశ్యమైన ఘటన వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ముషీరాబాద్ బాపూజీ నగర్‌లో గుంటి మల్లేశం (70) పదేళ్ల క్రితం పక్షవాతం బారిన పడి కుడి చేయి, కాలు పనిచేయడం లేదు. సరిగా మాట్లాడలేకపోవడంతో పాటు ఆయనకు మతిస్థిమితం లేదు. గురువారం ఉదయం తాముంటున్న మొదటి అంతస్తు నుంచి కిందికి దిగి బయట కూర్చున్నాడు. 11 గంటల సమయంలో మల్లేశం కోడలు రేణుక కిందికి దిగి చూడగా కనిపించలేదు. ఆయన గతంలో ఒకసారి సైతం ఇలా ఇంటి నుంచి వెళ్లిపోగా వెతికి తీసుకువచ్చారు. ఇరుగుపొరుగు, బంధువుల, సన్నిహితులతో మల్లేశం గురించి వాకబు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో రేణుక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జ్ఞానజ్యోతి సావిత్రిబాయి

- ఆమె త్యాగనిరతిని కొనియాడిన ప్రముఖులు
- సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో నివాళులర్పించిన పలువురు నాయకులు

సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థి నాయకులు

ముషీరాబాద్, జనవరి 3: మహిళల్లో విద్యాబోధనతో చైతన్యాన్ని నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె.ప్రభు, డాక్టర్ రామచంద్రం కొనియాడారు. విద్యానగర్ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి జయంతి జరిగింది. కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొలిమహిళా ఉపాధ్యాయురాలిగా విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు.

చిక్కడపల్లి: జ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలే అని తెలంగాణ అడ్వికేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ అన్నారు. సావిత్రిబాయి జయంతిని కవాడిగూడలోని ఇంగ్లిష్ యూనియన్ హైస్కూల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గోవర్ధన్ హాజరై పూలే ఘనంగా నిరివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణల, ఉపాధ్యాయులు క్రిస్టిన్, మోహిదిబాను, వందన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



బోయిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ..

ఉస్మానియా యూనివర్సిటీ: తొలి భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఓయూలో ఘనంగా నిర్వహించారు. వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా సావిత్రిబాయి చిత్రపటానికి ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నివాళులర్పించారు. బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు విద్యార్థి నాయకులు బోరెల్లి సురేశ్, కల్వకుర్తి శ్రీశైలం, ఆరెకంటి శ్రీకాంత్, మంద మల్లేశ్, కరుణాకర్, మహేశ్, మోహన్, రాజు, మధు పాల్గొన్నారు. జార్జిరెడ్డి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నేతలు నాగేశ్వరరావు, సుమంత్, వెంకటేశ్, కోటేశ్వర్, అంజి, రంజిత్, నవ్య, ప్రణిత, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. టీవీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు హరీశ్‌గౌడ్, నాయకులు రాజు, వేణు, రవి, శంకర్, రమేశ్ నాగయ్య పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్: బోయిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను హెచ్ఎం కోటేశ్వరరావు శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు.

బొల్లారం: లాల్‌బజార్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి జయంతి ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి మహిళా ఉపాధ్యాయ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం భవిత, ఇందిర, సువర్చన, సుందరి, నాగశ్రీ, ఎం.జ్యోతి (పీడీ), పద్మలత, శోభారాణి, రమణి, పద్మావతి, శ్రీలత, సరిత, మాణిక్యమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

సికింద్రాబాద్: అడ్డగుట్ట ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో (లాలాగూడ నంబర్-1) సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ అనురాధ, ఎంవీ ఫౌండేషన్ ఆర్గనైజర్ సువర్ణ హాజరయయ్యారు. వారు మాట్లాడుతూ సావిత్రిబాయి త్యాగాలను, సాధించిన విజయాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో టీచర్లు ఉమాశ్రీ, సరిత, హిమబిందు, జ్యోతి లక్ష్మి, స్రజన, లావణ్య, సుకన్య పాల్గొన్నారు. దూదిబావిలో స్కూల్‌లో ఉప పర్యవేక్షణ అధికారి మదన్మోహన్‌రెడ్డి హెచ్ఎంలు అనురాధ, మంజుల సునీత, పుష్పలత, టీచర్లు ఉమ, అయిషా అంజూమ్, మల్లీశ్వరి, హసీనాబేగం, సాలెహా, షహీన్‌బేగం రోజాలను సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయిని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలన్నారు.

సమసమాజ స్థాపన కోసం..

సదస్సులో మాట్లాడుతున్న ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్వైజర్ పీఎస్ఎన్ మూర్తి, వేదికపై దళిత్ స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ, పలువురు వక్తలు

హిమాయత్‌నగర్: నాణ్యమైన విద్య, సమసమాజ స్థాపననే ఆశయంగా సావిత్రిబాయి పూలే విశేషంగా కృషి చేశారని ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్వైజర్ పీఎస్ఎన్ మూర్తి అన్నారు. 'నాణ్యమై విద్య సమ్మిళిత సమాజం-సావిత్రిబాయి పూలే ఆశయం' అంశంపై నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సదస్సు జరిగింది. దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ అధ్యక్షతన జరిగిన సదస్సుకు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ఆంధ్ర మహిళాసభ ప్రొఫెసర్ వై.వసుందరతో పాటు పలువురు వక్తలు హాజరై మాట్లాడారు. సదస్సులో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మినారాయణ, అధ్యాపకులు డాక్టర్ ఆదాం, డాక్టర్ గంగాధర్, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళా ఉపాధ్యాయులు, సిబ్బంది

లాల్‌బజార్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ సిబ్బందిని సన్మానించిన ప్రధానోపాధ్యాయుడు

సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పులిగారి గోవర్ధన్, మహిళా ప్రముఖులు

ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు

చిక్కడపల్లి, జనవరి 3: కనీస వేతనాల బోర్డు మాజీ చైర్మన్, జమండలి అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పులిమామిడి నారాయణ శుక్రవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, బీఆర్‌టీయూ ప్రదాన కార్యదర్శి వేములు మారయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

బన్సీలాల్‌పేట్, జనవరి 3: నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు మారెడ్‌పల్లిలోని కార్యాలయంలో అయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన వారితో అన్నారు. ఎలాంటి ప్రజా సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా పరిష్కార చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తలసాని అన్నారు.

భాగ్యరెడ్డివర్మకు ఘన నివాళి

సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి

ముషీరాబాద్, జనవరి 3: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న ఎందరో మాహానుభావులు మధుర స్మృతుల్లో భాగంగా శుక్రవారం దళిత వైతాళికుడు, సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘసంస్కర్తగా 1906 సంవత్సరంలో దళిత బాలికల పాఠశాలను స్థాపించి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. దళిత కుంటుబాల్లో సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నించారని అన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దేవసేన, బాలాజీకుమార్, మంగరాజు రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను అధికారులు శుక్రవారం ఆవిష్కరించారు. వర్సిటీలోని మల్టీపర్పస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ హరిబండి లక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్, ఫైనాన్స్ ఆఫీసర్, డీన్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

– ఉస్మానియా యూనివర్సిటీ

హన్మాండ్లు స్మారక పురస్కారాల ప్రదానం

పురస్కార గ్రహీతలతో ప్రముఖ కవి నందిని సిధారెడ్డి

ముషీరాబాద్, జనవరి 3: సమైక్య సాహితీ కరీంనగర్ ఆధ్వర్యంలో వివిధ రంగాల ప్రముఖులకు సుదర్శనం హన్మాండ్లు స్మారక సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరిగింది. తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వపు అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తంగిరాల చక్రవర్తి, గజవెల్లి దశరథ రామయ్య, ఎన్వీ రఘువీర్ ప్రతాప్‌లకు పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. సమైక్య సాహితీ అధ్యక్షుడు మాడిశెట్టి గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కవి అమ్మంగి వేణుగోపాల్, గాజుల శ్యామ్‌ప్రసాద్ లాల్, డాక్టర్ నాశేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, బెల్లంకొండ సంపత్‌కుమార్, సుతారపు వెంకటనారాయణ ఎస్కే అనంతచార్య, వేణు, మురళీమనోహరచారి పాల్గొన్నారు.

విద్యార్థులకు భాషా నైపుణ్యం కీలకం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: విద్యార్థులు ప్రపంచ యవనికపై రాణించాలంటే భాషా నైపుణ్యం అత్యంత కీలకమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఒకప్పుడు మనపై ఆధిపత్యం కోసం ఉపయోగించిన ఇంగ్లిష్ భాష ప్రస్తుతం వృత్తిపరమైన నైపుణ్యాలను ప్రపంచం ముందు వెల్లడించేందుకు అనివార్యంగా మారిందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించడం ద్వారా అయా రంగాల్లో రాణించేందుకు సులువవుతుందని చెప్పారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ సెంటర్ (ఈఎల్‌టీసీ) ద్వారా గిరిజన విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణను గవర్నర్ శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం 66 మంది యూజీ చదువుతున్న గిరిజన విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ అందించనున్నారు. ఓయూలో నెల వసతి కల్పించి, శిక్షణ అందించేందుకు గవర్నర్ ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, సాధికారత జరిగినప్పుడే వికసిత్ భారత్ లక్ష్యాలు నెరవేరుతాయని చెప్పారు. సాధికారత సాధించేందుకు సుస్థిర విద్యాభివృద్ధి ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఓయూతో కలిసి ప్రస్తుతం తొలి అడుగు వేశామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, ఈఎల్‌టీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ, కోఆర్డినేటర్లు ప్రొఫెసర్ క్రిస్టోఫర్, ప్రొఫెసర్ సవిన్ సౌడ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశిం, గవర్నర్ సంయుక్త కార్యదర్శి భవానీశంకర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యాన్'కు సందర్శకులు

బొల్లారం, డిసెంబర్ 3: ఉద్యాన్ ఉత్సవ్ ప్రకృతి పరిరక్షణ, సుస్థిరతపై ప్రాముఖ్యతను ఇవ్వడంతో రాష్ట్రపతి నిలయం సందర్శకులకు ఆహ్లాదంతో పాటు ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుందని నిలయం అధికారి రజనీప్రియ అన్నారు. శుక్రవారం బొల్లారం రాష్ట్రపతి నిలయంలో రెండో రోజు సందర్శకులు సందడి చేశారు. తెలంగాణ హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ అధికారులు గ్రీన్‌వాల్ ఫ్లేజ్, రూఫ్‌టాప్ గార్డెన్, హైడ్రోఫోనిక్స్‌పై వర్క్‌షాప్, కుండల తయారీ, కవితా పఠనం, పాత బాటిళ్లు, టైర్లను తిరిగి ఉపయోగించే విధానంపై సందర్శకులకు అవగాహన కల్పించారు. అదే విధంగా సాంస్కృతిక ప్రదర్శనల్లో ఒడిషా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, సౌత్ సెంట్రల్ జోన్ కళాకారుల నృత్యాలు అద్భుతంగా ప్రదర్శించి అలరించారు.

ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ శ్రేణుల శుభాకాంక్షలు

బేగంపేట్, జనవరి 3: నూతన సంవత్సరం సందర్భంగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు జీహెచ్ఎంసీ, జలమండలి, రెవెన్యూ శాఖల అధికారులు శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బేగంపేట్ సర్కిల్ ఉప కమిషనర్ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, డీఈలు ఆంజనేయులు, సుదర్శన్, ఏఈ చైతన్య ఉన్నారు. బేగంపేట్, రాంగోపాల్‌పేట్ డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సైతం శుభాకాంక్షలు తెలిపారు.

బేగంపేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్ అధ్వర్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఆయన క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బేగంపేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేట్: ఎమ్మెల్యే తలసానిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న గాయత్రీనగర్ అధ్యక్షుడు వినోద్‌కుమార్, చిత్రంలో కాలనీకి చెందిన పి.శివప్రసాద్, డాక్టర్ మూర్తి, ఎం.రామ్మూర్తి, నిఖిల్ ఉన్నారు.

మహిళలకు జ్యూట్ బ్యాగులు, కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అభివృద్ధి సాధించాలి

బేగంపేట్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సనత్‌నగర్ ఎమెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయం వద్ద రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగులు, కుట్టు మిషన్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా విక్టోరియా రాణిగంజ్ మహిళలకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో పలు బస్తీల మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కిషోర్‌కుమార్, ఆంజనేయులు, విజయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న గాయత్రీనగర్ అధ్యక్షుడు వినోద్‌కుమార్, శివప్రసాద్, డాక్టర్ మూర్తి, రామ్మూర్తి, నిఖిల్

ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బేగంపేట్ డివిజన్ బీర్ఎస్ నాయకులు

బీసీల మహాసభకు తరలివెళ్లిన విద్యార్థులు, నేతలు



ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి ర్యాలీగా బయల్దేరే ముందు నినదిస్తున్న విద్యార్థి నాయకులు

బీసీ సభలో ఎమ్మెల్సీ కవితతో మెట్టుగూడ కార్పొరేటర్ సునీత

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన కామారెడ్డి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ఎదుట నిర్వహించిన బీసీల మహాసభకు ఓయూ నుంచి విద్యార్థి నాయకులు వేర్వేరుగా భారీ ర్యాలీలతో తరలివెళ్లారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోతి విజయ్, డాక్టర్ కందుల మధు ఆధ్వర్యంలో నాయకులు కొంపెల్లి నరేశ్, రవికిరణ్, యాదక్రాంతి, గుమ్మడి క్రాంతి, మబ్బు కర్ణాకర్, లడ్డు సందీప్, కొమ్ము రాజు, శ్రీనునాయక్, మేడి రాజు, రాజేశ్, పరమేశ్, సాగర్, ధీరజ్ తదితరులు ఆర్ట్స్ కళాశాల ఆవరణ నుంచి ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, ఓయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ బండారు వీరబాబు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం పూలే చిత్రపటాలతో ర్యాలీగా తరలివెళ్లారు. జాగృతి, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీగా తరలివెళ్లారు.

బీసీ మహాసభకు కార్పొరేటర్ సునీత

సికింద్రాబాద్: ఇందిరా పార్క్ వద్ద జరిగిన బీసీ మహాసభకు సికింద్రాబాద్ నుంచి మెట్టుగూడ కార్పొరేటర్ సునీత తరలివెళ్లారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా కామారెడ్డి డిక్లరేషన్‌ను యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్కు వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన బీసీ మహా సభలో ఎమ్మెల్సీ కవితతో కలిసి కార్పొరేటర్ సునీత పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్ సునీత

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మెట్టుగూడ కార్పొరేటర్ సునీత శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. – సికింద్రాబాద్

లైన్‌మెన్‌కు సత్కారం

ముషీరాబాద్, జనవరి 3: అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న ఇంటి యాజమానిని ప్రాణాలకు తెగించి కాపాడిన ట్రాన్స్‌కో ఆజామాబాద్ డివిజన్ అసిస్టెంట్ లైన్‌మెన్ కిరణ్‌కుమార్‌ను శుక్రవారం అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. సీబీడీ కార్యాలయంలో సెంట్రల్ బ్రేక్‌డౌన్ ఏడీ నాగేశ్వరరావు శాలువాతో కిరణ్‌కుమార్‌ను సత్కరించారు. ఎంతో చాకచక్యంతో సాహసం చేసి అగ్ని ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని బయటకు తీసుకురావడం ప్రశంసనీయమన్నారు.

కిరణ్‌కుమార్‌ను సత్కరించిన సెంట్రల్ బ్రేక్‌డౌన్ ఏడీ నాగేశ్వరరావు

PUBLIC NOTICE

Under the instructions of my client Sri. Rajesh Kumar Goel (HUF), S/o. Sri. K. L. Goel, R/o. Secunderabad, this public notice is being issued in general are hereby informed that my client lost the original Registered Sale Deed Nos. 1878/2021, 899/2020, & 839/1998, documents from his custody pertaining to All that the Ground Floor, First Floor and Second Floor, on Municipal H. No. 5-2-306/1, on Plot No. 42, (forming part of Old H. Nos. 5-2-306 and 307), admeasuring 46.665 Sq. Yards., situated at Hyderbasti, Secunderabad, Bounded by: North: Plot No. 30 (H.No. 5-2-269), South: Portion of Plot No. 42 (H.No. 5-2-36) and Road, East: Portion of Plot No. 42 (H.No. 5-2-306/2), West: Plot No. 41 (H.No. 5-2-305)., Any Person/ institution/ authority having custody of the above said original link sale deeds, may have produce/ give with relevant documents within 15 days hereof, the under signed and my client request not to misuse/transact with the above stated documents from any persons/ institution and etc. Hence, this public Notice for lost of above stated documents.

Sd/- ARUN & ASSOCIATES
Advocates
Room No. 6, 4 th Floor, Srinath Commercial Complex, S.D. Road, Patny Center, Secunderabad-03.
Phone: 8008059359